మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 26 జూలై 2024
పేజీలు 8

## జూరాల ప్రాజెక్టుకు భారీగా వచ్చి చేరుతున్న వరద నీరు



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువన ఉన్న మహారాష్ట్ర కర్ణాటకలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఆల్మట్టి ప్రాజెక్టు, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది. జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. ఈ ఏడాది విస్తారంగా వర్షాలు కురుస్తున్నందువల్ల ప్రాజెక్టుకు ముందుగానే పూర్తిస్థాయి నీటిమట్టంతో చేరుకున్నది. ఎగువ నుంచి 2,27,000 క్యూసెక్కుల నీరు వస్తుందని అధికారులు తెలిపారు. దిగువనున్న శ్రీశైలం ప్రాజెక్టుకు 46 గేట్లు తెరిచి 2,29,908 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 22,697 క్యూసెక్కుల నీటిని, బీమా లిఫ్ట్ 1కు 1300 , భీమా లిఫ్ట్ 2కు 750 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 38 కుడి కాలువ ద్వారా 453 క్యూసెక్కుల, ఎడమ కాలువ ద్వారా 820 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6,340 నీటి నిల్వ ఉంది మొత్తం దిగువకు ప్రాజెక్టు నుంచి 2,55,966 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

**- ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని నాగర్‌క ర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ వైద్యులకు ఆదేశించారు. గురువారం పట్టణం లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు, ఆరోగ్య కేంద్రంలో మొత్తం ఎంత మంది వైద్యులున్నారు, విధులకు హాజరైన సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు, ప్రతి రోజు ఎంతమంది రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శివరాంను వివరాలు అడిగితెలుసుకున్నారు, అనంతరం హాస్పిటల్లోని ఆపరేషన్ థియేటర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ సెంటర్, డయాలసిస్ సెంటర్, ఓపి, అత్యవసర వైద్య విభాగాన్ని పరిశీలించారు, ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంకును సందర్శించి రక్త నిల్వలు గురించి అడిగి తెలుసుకొన్నారు, ఎల్లప్పుడు ఆసుపత్రిలో అన్ని రకాల రక్త నిలువలు ఉండాలని సూచించారు, పాముకాటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న, వెల్దండ మండలం కోనేటి వారి తండా కు చెందిన లోక్య నాయక్, జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తిమ్మాయిపల్లి కి చెందిన సాయి లకు, వివిధ రోగాలతో చికిత్స పొందుతున్న పలువురు రోగులను కలెక్టర్ అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు, ఆసుపత్రికి సరఫరా కావలసిన మందులు అందుతున్నాయా లేదా అని పూర్తి సమాచారాన్ని అందజేయాలని ఆదేశించారు, ఎప్పుడు ఎలాంటి సమస్యలతో రోగులు వస్తారో తెలియని పరిస్థితి కాబట్టి మిగతా 2లో

## మున్సిపల్ ఛైర్ పర్సన్ పదవికి చెక్

- జడ్చర్ల మున్సిపాలిటీలో అవిశ్వాస వేడి
- పదవి కోల్పోయిన దోరేపల్లి లక్ష్మీ
- ఏకమైన 26 మంది కౌన్సిలర్లు
- త్వరలో చైర్పర్సన్ ఎన్నికకు నోటిఫికేషన్





**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపల్ చైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మిపై సొంత పార్టీ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం గురువారం నెగ్గింది. దీంతో జడ్చర్ల తొలి మున్సిపల్ చైర్పర్సన్ అయిన దోరేపల్లి లక్ష్మి చైర్ పర్సన్ పదవిని అర్ధాంతరంగా కోల్పోయారు. చైర్పర్సన్ భర్త రవీందర్ ఏకపక్ష నిర్ణయాలతో విసిగి వేసారిన 26 మంది కౌన్సిలర్లు ఈ చైర్ పర్సన్ తమకు వద్దంటూ జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. సొంత పార్టీ వాళ్లే మున్సిపల్ చైర్పర్సన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ బల నిరూపణ సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో ఆర్డిఓ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 11 గంటలకు అవిశ్వాస బల నిరూపణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జడ్చర్ల మున్సిపాలిటిలోని 27 మంది కౌన్సిలర్లకు కాను చైర్పర్సన్ మినహా 26 మంది కౌన్సిలర్లు అవిశ్వాస సమావేశానికి హాజరయ్యారు. చైర్పర్సన్‌కు వ్యతిరేకంగా 26 మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి అనుకూలంగా తమ చేతులను ఎత్తి మద్దతు ప్రకటించారు. దీంతో చైర్పర్సన్ లక్ష్మిపై పెట్టిన అవిశ్వాసం నెగ్గినట్లు మిగతా 2లో

## ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించండి

**- మహిళా సంఘాలు సామాజిక అంశాలపై దృష్టి పెట్టండి**

**- జిల్లా కలెక్టర్ బి. విజయేందిర బోయి**



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** గురువారం మండలంలోని దమగ్నాపూర్ గ్రామంలో సమీకృత గురుకుల సముదాయాలు ల్యాండ్‌ను మహబూబ్నగర్ కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించి పరిశీలించారు వడ్డేమాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినిలు కష్టపడి చదవాలని,కష్టపడి చదివితేనే ఉన్నత విద్య నభ్యసించి ఆసక్తి ఉన్న రంగం లో జీవితం లో స్థిర రపడతారని జిల్లా కలెక్టర్ బి.విజయేందిర అన్నారు వడ్డేమాన్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి. ప్రస్తుతం అడ్మిషన్‌ల గురించి అడిగే తెలుసుకొని మొత్తం అడ్మిషన్లు 260 వరకు విద్యార్థులు ఉంటారు ఒక పదో తరగతిలో తెలుగు , ఇంగ్లీష్ మీడియం కలిసి 62 మెంబర్స్ ఉంటారు 10వ తరగతి గదులను సందర్శించి విద్యార్థిని విద్యార్థులతో కలెక్టర్ సంభాషించారు. విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడి బాగా చదివి నూరుశాతం ఫలితాలు సాధించాలని కోరారు. కష్టపడి చదివితే మంచి విజయాన్ని సాధించావచ్చు తమ ఆరోగ్యం పై శ్రద్ధ వహించి బలవంతకమైన పోషక ఆహారం తీసుకోవాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల గురించి పనులు పూర్తయ్యావని వాటిని తెలుసుకున్నారు మహిళా సంఘాలు విద్యా వ్యవస్థ పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు సామాజిక అంశాలు ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు శ్రీనిధి ద్వారా రుణం పొందిన మహిళా సంఘాల వారు రుణాలు సకాలంలో చెల్లించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు కలెక్టర్ వెంట డిపిఎం లు నాగ మల్లిక హమీద్ కృష్ణయ్య శ్రీనిధి ఆర్ఎం వేణుగోపాల్ తహసీల్దార్ సి. కృష్ణయ్య ఎంపీడీవో సుధాకర్ రెడ్డి. ఐకెపి ఎపిఎం విష్ణుచారి. ఎంపీ ఓ. అనిల్‌కుమార్. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పద్మమ్మ కోశాధికారి నాగమ్మ పాల్గొన్నారు.





## ఏసీబీ దాడి సర్వేయర్ బాలరాజ్ పట్టివేత



**మక్తల్ మేజర్‌న్యూస్:** మక్తల్ పట్టణానికి చెందిన గాసం వెంకటేష్ సంబంధించిన భూముల విభజనలో సర్వే %అశీ% 107 .121 .. 17 ఎకరాల భూమిలో నలుగురు భాగస్తులు రిజిస్ట్రేషన్ చేసుకోగా వాటికి సంబంధించిన సరిహద్దులు నిర్ణయించేందుకు ఏప్రిల్ 22న మీ సేవలో డబ్బులు చెల్లించి సర్వే చేయమని బాలరాజుకును అప్లికేషన్ చేయగా జూన్ 26న స్పాట్ కు వెళ్లి హద్దులు నిర్ణయించేందుకు సర్వే చేయగా మళ్లీ అద్దులు నిర్ణయించేందుకు తర్వాత వస్తా అని చెప్పడంతో ఇప్పటికి రాకపోవడంతో ఈనెల ఈనెల 6న కార్యాలయానికి వచ్చి సర్వే చేయమని కోరగా 12,000 డిమాండ్ చేయగా అందులో మూడు వేల రూపాయలు ఇచ్చి ఇంకా 9000 ఇచ్చేంతవరకు రానని చెప్పడంతో ఈ విషయాన్ని యాంటీ కరప్షన్‌కి తెలియపరచడంతో వారి సూచనల మేరకు గురువారం సాయంత్రం మిగతా తొమ్మిది వేల రూపాయలు తహసిల్దార్ కార్యాలయంలో ఇస్తుండగా రెడ్ హ్యాండ్‌గా పట్టుకోవడం జరిగింది ఈదాడులలో శ్రావణ కృష్ణగౌడ్ డి.యస్.పి సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని ఇన్స్పెక్టర్ . లింగయ్య ఇన్స్పెక్టర్ ఆరు గురు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
26 జూలై 2024

# దశ – దిశ లేని బడ్జెట్

## - రైతుకూలీల జాడలేదు .. కౌలు రైతుల ఊసులేదు
## - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** దశదిశ లేని ఆర్థిక బడ్జెట్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు రూ.2500 మహాలక్ష్మి మాయమయ్యిందని, విద్యార్థుల రూ.5 లక్షల భరోసా దూరమయ్యిందని, నిరుద్యోగుల రూ.4 భృతి ఆశలేకుండా పోయిందని, కేసీఆర్ చెప్పిన విధంగా రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జై భీం, తెలంగాణలోని సబ్బండవర్గాల ఆశలమీద నీళ్లు చల్లిన బడ్జెట్ ఇదని ఆయన అన్నారు. బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలకు సమయం వచ్చినప్పుడు ప్రజలు బుద్దిచెబుతారని గురువారం ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు.

## ప్రత్యేక గ్రామసభ సమావేశం



**కృష్ణ మేజర్ న్యూస్ :** గ్రామ సర్పంచ్ పదవి కాలం ముగియడంతో గ్రామంలో ప్రత్యేక అధికారులను నియమించి పాలన ప్రారంభించారు. గురువారం మండల పరిధిలోని గుడేబల్లూర్ లో గ్రామ స్పెషల్ ఆఫీసర్ , ఎంపీడీవో జానయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ సమావేశం నిర్వహించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా పూర్తి స్థాయిలో మొక్కలు నాటి సంరక్షించాలన్ని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పంచాయతీలో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. ముఖ్యంగా మరుగుదొడ్లు ఇప్పటి వరకు లేని వారి వివరాలు గుర్తించాలని ఆదేశించారు. ఓడిఎఫ్ లో ఇతర లోపాలు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ కొరకు స్థలాలు గుర్తించుట మొదలగు అంశాలపై గ్రామ సభలో చర్చించి పలు తీర్మానాలు చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

(మొదటిపేజీ తరువాయి)



వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు, ఈ సీజన్లో డెంగీ, మలేరియా వంటి జ్వరాలు వచ్చే అవకాశం ఉందని అలర్ట్‌గా ఉండాలని సూచించారు, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఇప్పటివరకు ఎంతమందికి వైద్య సహాయం అందించారని కలెక్టర్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు, గర్భిణీలకు నార్మల్ డెలివరీలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు, ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూపరింటెండెంట్ కు సూచించారు, హాస్పిటల్‌లో ఏమైనా సమస్యలు ఉంటే తమకి తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు, కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరిండెంట్ శివరాం, వైద్యులు యశోద, స్వర్ణలత, రోహిత్ తదితరులు ఉన్నారు.

## విద్యారంగ ప్రాధాన్యతను విస్మరించిన రాష్ట్ర బడ్జెట్
## - డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె యోసేపు

**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత తీవ్ర నిర్లక్షానికి గురైన విద్యారంగం,నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో నైనా అభివృద్ధి చెందుతుందనుకుంటే బడ్జెట్ లో కేవలం 7.31శాతం నిధులు కేటాయించడం తీవ్ర నిరాశను కలిగించిందని డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఆవేదన వ్యక్తం చేశారు.గత కొంతకాలంగా మేధావులు,విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 20% తగ్గకుండా నిధులు కేటాయించాలని పదే పదే కోరుతున్నప్పటికీ అట్టి విజ్ఞప్తిని పట్టించుకోలేదన్నారు. తగినన్ని నిధులు కేటాయించకుండా విద్యార్థులకు నాణ్యమైన సమానమైన విద్య అందించడం సాధ్యం కాదు అన్న విషయం పాలకులకు తెలియంది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా విద్యారంగానికి జరుగుతున్న అన్యాయాన్ని పట్టించుకోకపోవడం ద్వారా పేదలకు, బలహీనవర్గాలకు ఉద్దేశ్యపూర్వకంగా అన్యాయం చేసినట్లేనని అన్నారు. గత పాలకుల వలె ఈ ప్రభుత్వం కూడా అదే దారిలో వెళ్లడం బాధాకరమని ఆయన అన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి చెక్

(మొదటిపేజీ తరువాయి)

ఆర్డీవో నవీన్ కుమార్ ధృవీకరించారు. దీంతో కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. జడ్చర్ల మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత తొలి పాలకవర్గంలోనే అవిశ్వాస తీర్మానం పెట్టి చైర్మన్ ను అర్ధాంతరంగా పదవి నుండి తొలగించడంతో నూతన చైర్పర్సన్ ఎన్నికపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

**సీన్ రివర్స్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని పలు చోట్ల ప్రధాన పదవుల్లో ఉన్న చైర్మన్, వైస్ చైర్మన్ లపై అవిశ్వాస తీర్మానాల జోరందుకుంది. పలు ప్రాంతాల్లో ప్రధాన పదవులను కాంగ్రెస్ హస్తగతం చేసుకోవడం జరిగింది. అధికారంలో తమ పార్టీ వారు మాత్రమే ఉండాలనే ఉద్దేశంతో అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య సాగే ఇలాంటి అవిశ్వాస తీర్మానాల రాజకీయ క్రీడ జడ్చర్ల మున్సిపాలిటీలో సొంత పార్టీ వారి మధ్యనే కొనసాగడం విస్మయం కలిగిస్తుంది. మొదటి సర్వసభ్య సమావేశం కాలన్న టికే మున్సిపల్ చైర్ పర్సన్ భర్త రవీందర్ వ్యవహార శైలి నచ్చని కొందరు కౌన్సిలర్లు నాటి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. తమ పార్టీ, తాను అధికారంలో 2వ సారి అప్రతిహతంగా దూసుకుపోతున్న సమయం కావడం తో కూర్చోబెట్టి మాట్లాడి అందరి మధ్య సమన్వయం కోసం ప్రయత్నం చేశారు. లక్ష్మారెడ్డి మంచితనం, మానిటరింగ్‌లో అభిప్రాయ బేధాలు సద్దుమణిగినట్టు అనిపించినప్పటికి లోలోపల అలాగే ఉండిపోయాయి. అటు రాష్ట్రంలో.. ఇటు నియోజకవర్గంలో జరిగిన అధికార మార్పిడి అవిశ్వాసానికి ఆజ్యం పోసినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలోనే స్వపక్షమే చైర్మన్ పదవికి చెక్ పెట్టేందుకు రంగం సిద్ధం చేసుకుని విజయవంతం అయింది.

**ఆమె భర్తనే కారణం :** జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ దొరేపల్లి లక్ష్మి భర్త ఐన రియల్ వ్యాపారి దోరపల్లి రవీందర్ ఏకపక్ష నిర్ణయాలు,ఒంటెద్దు పోకడల వల్లనే 26 మంది కౌన్సిలర్లు ఒకటై చైర్పర్సన్ పై అవిశ్వాసం పెట్టడానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. తమ పార్టీ అధికారంలో ఉండగా దోరేపల్లి లక్ష్మిని ఏకగ్రీవంగా చైర్మన్ పదవి కట్టబెట్టిన ఆ 26 మంది కౌన్సిలర్లే అవిశ్వాసానికి అనుకూలంగా మూకుమ్మడిగా ఓట్లు వేసి పదవి నుండి దింపే యడం గమనార్హం. రెండున్నర ఏళ్ల పదవి కాలంలో పట్టణంలోని పందుల తరలింపు వ్యవహారం, ఇళ్ల నిర్మాణ అనుమతల విషయంలో డబ్బుల వసూళ్లు, భూ కబ్జాలు, సెటిల్మెంట్ల ఆరోపణలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. ఆ అపవాదును అటు పార్టీలోని ప్రజాప్రతినిధులు, ఇటు సహచర మునిసిపల్ కౌన్సిలర్లు ఎదుర్కోవలసి వచ్చింది. వీటన్నిటి పర్యావసనంగా కౌన్సిలర్లు పార్టీలకతీతంగా ఏకం కావాల్సి వచ్చింది. చైర్పర్సన్ భర్త పై కౌన్సిలర్లకు ఉన్న అసంతృప్తి ఏపాటిదో దింతో అర్థమవుతుంది.

**చైర్ పర్సన్ ఎన్నిక పట్ల ఉత్కంట :** జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ పదవి ఖాళీ కావడంతో తర్వాత చైర్మన్ ఎవరుఅనే అంశంపై సర్వత్ర ఉత్కంట నెలకొంది. ఉన్నత అధికారులను ఇదే విషయమై వివరణ కోరగా అవిశ్వాస తీర్మానం నివేదికలను జిల్లా కలెక్టర్ కు అందజేయనున్నట్టు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆదేశాల మేరకు వీలైనంత త్వరలోనే చైర్పర్సన్ ఎన్నిక ఉండొచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 26 మంది మున్సిపల్ కౌన్సిలర్లు మీడియాతో మాట్లాడుతూ మాజీచైర్‌పర్సన్ భర్త దోరేపల్లి రవీందర్ ఆగడాలను భరించ లేకనే తామంతా ఐక్యంగా అవిశ్వాస తీర్మానం పెట్టి చైర్పర్సన్‌ను పదవి నుండి దింపేశామని, త్వరలోనే మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సూచనల మేరకు ఏకాభిప్రాయంతో నూతన చైర్పర్సన్‌ను ఎన్నుకొని జడ్చర్ల మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలపడం కొసమెరుపు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యానందించాలి - జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్







**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులకు ఆదేశించారు. గురువారం ఉండవెల్లి మండలం లోని ఎస్.సి బాలుర వసతి గృహం ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో రూమ్స్ , త్రాగునీటి సరఫరా, కిచెన్ రూం , పరిశుభ్రతను పరిశీలించారు. వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్య, ఏ తరగతిలో చదువుతున్నారు, ఎన్ని రూమ్స్ ఉన్నాయి, పాఠశాల టైమింగ్స్, హాస్టల్ నుండి పాఠశాలకు ఎంత దూరమని అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.వసతి గృహం లో 120 మంది విద్యార్థులు , 3 గదులు , 4వ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు,ఒక వంట మనిషి, వాచ్ మన్ , ఇద్దరు ట్యూటర్స్ ఉన్నారని జిల్లా కలెక్టర్ కు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో అల్పాహారం, భోజనం రుచికరంగా ఉంటోందా? అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయా.. అని ఆరా తీశారు.విద్యార్థులతో పాఠాలు చదివించారు. చదువులో వెనుక బడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. పదవ తరగతి లో మెరుగైన ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోమన్నారు. ప్రభుత్వ పాత వసతి గృహాని కూడ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామ్మన్నారు. నాణ్యమైన విద్య, భోజనం మెనూ ప్రకారంగా అందించాలని సూచించారు. వారి చదువుతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమని తెలిపారు. అనంతరం అలంపూర్ జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని పి.జె.పి క్యాంప్ లోని ప్రభుత్వ క్వార్టర్స్ ను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తి కాకుండా ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేసి ఆసుపత్రి సిబ్బందికి మెరుగైన వసతులు సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా బీసీ అభివృద్ధి అధికారి శ్వేత ప్రియ దర్శిని , తహసీల్దార్ సాలిముద్దీన్, ఎ. ఎస్ .డబ్లు సరోజ వసతి గృహాల ప్రత్యేక అధికారులు రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి : బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి





**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి కార్యకర్తల కు పిలుపునిచ్చారు. గురువారం చిన్నచింతకుంట మండల కేంద్రంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు దశరథ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పద్మజా రెడ్డి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి మండల కార్యవర్గ సమావేశం మొదలుపెట్టారు. మండల సమస్యలపై రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. వీటికి కార్యవర్గ ఆమోదం తెలిపింది. పద్మజా రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోందని ఆరోపించారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటికే వాటిని అమలు చేయలేక చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. అనంతరం ఎన్నికల ముందు కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని ఓబిసి మోర్చ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు దశరథ్. సీనియర్ నాయకులు కురువ రమేష్. సీనియర్ అసిస్టెంట్ చక్రవర్తి గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుర్వ రమేష్, వెంకటేశ్వర్ రెడ్డి, జడలయ్య, నాయకులు ఎర్ర వెంకటన్న, గుబ్బ శ్రీను మహేష్ యాదవ్, నరసింహులు యాదవ్, బాలస్వామి, రుతు కుమార్, మాసన్న, బాలచందర్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగించాలి : నోడల్ అధికారి, జిహెచ్ఎం బషీర్ అహ్మద్



**లింగాల,మేజర్ న్యూస్:** విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా ఉపాధ్యాయులు బోధనో పకరణాల సహకారంతో బోధించినప్పుడు విద్యార్థుల నుండి మంచి ఫలితాలు పొందవచ్చునని నోడల్ అధికారి, జిహెచ్ ఎం బషీర్ అహ్మద్ అన్నారు. అప్పాయి పల్లి, ఎంసీ తాండ చెన్నంపల్లి పద్మాలపల్లి దారారం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పర్యవేక్షించారు.తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేసినప్పుడే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించలన్నారు. విద్యా ప్రమాణాలు మెరుగైన రీతిలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెరిగే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మధ్యాహ్న భోజనము సక్రమంగా అదే విధంగా చూడాలని తగు సూచనలను చేస్తూ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ హాస్పిటల్ లో మౌలిక వసతులు కల్పించాలి : సిఐటియు




**పాలమూరు మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లోని ఈఎస్ఐ హాస్పిటల్లో మౌలిక వసతులు కల్పించాలని సిఐటియూ సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి కోశాధికారి చంద్రకాంత్ డిమాండ్ చేశారు. గురువారం సిఐటియూ ఆధ్వర్యంలో ఈఎస్ఐ హాస్పిటల్ వసతులపై సర్వే చేశారు. హాస్పిటల్లోను పట్టణ శివార్లలోకి పెట్టడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. హాస్పిటల్ బోర్డులు పెట్టకపోవడం విచారకరమన్నారు. ఆసుపత్రిలో పేషెంట్లకు మూత్రశాలలో మరుగుదొడ్లు లేవని, సిబ్బందికి సరిపడ రూములు లేనందున సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇద్దరు డాక్టర్లకు గాను ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఫార్మసీ లేదని, థైరాయిడ్, ఈసీజీ, ఎక్సారే పరీక్షలు చేసేందుకు యంత్రాలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ఈఎస్ఐ ఆసుపత్రిని తక్షణమే జిల్లా కేంద్రంలోని ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఆఫీసుల్లోకి మార్చాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## శివసేనారెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనా రెడ్డిని దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు కావలి అశోక్ కుమార్ గురువారం హైదరాబాద్ లోని ఆయన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబోకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు యువత పని విధానాలపై మాట్లాడి పలు విషయాలపై చర్చించారు. అనంతరం నాగర్ కర్నూల్ పార్లమెంట్ మాజీ ఎంపీ నంది ఎల్లయ్య మనుమడు, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ కుమార్ ను కలిశారు.

## కార్గిల్ వార్ సిల్వర్ జూబ్లీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్‌లో కార్గిల్ వార్ సిల్వర్ జూబ్లీ దినోత్సవాన్ని నేడు ఘనంగా నిర్వహిద్దామని మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. 3 మే 1999 నుంచి, 26 జూలై 1999 మధ్యకాలంలో పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి చొర బడిన ఉగ్రవాదులను భారత సైనికులు వీరోచితంగా పోరాడి ఎంతో మంది వీర మరణం చెంది, మరెంతో మంది తీవ్ర గాయాల పాలై చివరికి భారతదేశం నుంచి ఉగ్రవాదులు, తీవ్రవాదులను తుదముట్టించి వెనక్కి పంపిన దినంగా పాటిస్తూ వీర మరణం పొందిన సైనికులకు నివాళిగా కార్గిల్ వార్ దినోత్సవాన్ని ప్రతి ఏటా మాజీ సైనికులు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని ఆయన తెలిపారు. కార్గిల్‌వార్ జరిగి 25 సంవత్సరాలు గడుస్తుండడంతో ఈ ఏడాది సిల్వర్ జూబ్లీ వేడుకలు జరిపేందుకు మాజీ సైనికులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాంతాలకు చెందిన మాజీ సైనికులు ఉదయం 10:30 గంటలకు రాజీవ్ చౌక్ కు చేరుకొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## తోల కిష్టయ్య కుటుంబానికి అండగా నిలిచిన సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ జంబుల బుచ్చారెడ్డి



**కొల్లాపూర్ మేజర్‌న్యూస్:** నర్సాయిపల్లి గ్రామానికి చెందిన తొల్ల కిష్టయ్య అనారోగ్యం కారణంగా గత కొన్ని రోజుల కిందట చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ జంబుల బుచ్చా రెడ్డి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి అదేవిధంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 3000 రూపాయలను ఆర్థిక సాయం కింద అందజేసి అండగా నిలిచారు. అదేవిధంగా ఎల్లప్పుడు ఏ ఆపద వచ్చిన నేనుంటానని వారి కుటుంబ సభ్యులకు భరోసానీవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్ముల బుచ్చా రెడ్డి తో పాటు ,సింగిల్ విండో డైరెక్టర్ గండు అర్జునయ్య, కురువ ఎజ్జు అంజి, భయ్యా రాంబాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులను అరికట్టాలి - జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ బి శ్రీనివాసులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి అరికట్టాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ బి శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం జిల్లాస్థాయి వైద్య ఆరోగ్యశాఖ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్ మేల్ ఫిమేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ బి శ్రీనివాసులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకొని, కావలసిన అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. గ్రామాలలో నీటి నిలువ ఉన్న ప్రదేశాలను గుర్తించి దోమలు అభివృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయాలని, దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టాలని ఆదేశించారు. మాతా శిశు సంరక్షణలో భాగంగా ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీని ఆన్లైన్ రిజిస్ట్రేషన్తోపాటు 100% శాతం నాలుగు చెకప్ లు చేయించాలని ఆదేశించారు. హై రిస్కు ఉన్న గర్భిణీ స్త్రీ లను, రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీలను ఖచ్చితంగా గుర్తించాలని, ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ కి బర్త్ ప్లాన్ చేయాలని తెలిపారు. ప్రతి యొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి సర్వీసెస్ను ఆన్లైన్ అప్డేషన్ 100% పూర్తి చేయాలి, ప్రతి ఒక్క టీబీ పేషంటును కచ్చితంగా ఫాలోఅప్ చేయాలి, పుట్టిన ప్రతి శిశువుకు వ్యాధి నిరోధక టీకాలను అందే విధంగా చూడాలని తెలియజేసినారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ బి శ్రీనివాసులు, డాక్టర్ సాయినాథ్ రెడ్డి పిఓ, డాక్టర్ ఝాన్సీ పిఓ, డాక్టర్ వంశీకృష్ణ పిఓ, డాక్టర్ మంజుల పిఓ, డాక్టర్ పరిమిలా పిఓ పాల్గొన్నారు.

## బిజెపి పోరుబాట : కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీలను అమలు పరచాలని తాసిల్దార్‌కు వినతి పత్రం



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్న హామీలు అమలు చేయాలని రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలులో ప్రభుత్వ విఫలమైనది. రైతులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వపరంగా చర్యలు చేపట్టకపోతే ఎన్నికలకు ముందు కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ ప్రకటించిన నేపథ్యంలో పొద్దున నిరసనలు నిర్వహించాలని నిర్ణయించింది కాంగ్రెస్ పార్టీ రైతన్నగానికి ఇచ్చిన ప్రధాన హామీలైన రుణమాఫీ రెండు లక్షలు, రైతు భరోసా కింద రైతు కూలీల అకౌంట్లో 12000, కవులు రైతులకు 15000 పసల్ బీమా అమలు రైతులకు క్వింటాల్కు వరికి 500 బోనస్ వంటి వంటి అంశాలను తొందరగా అమలు అయ్యేలా కృషి చేయాలని ఏడు నెలలు గడిచిన మహిళలకు ప్రతినెల 2000 సహాయం అమలు కాకపోవడం కొత్త రేషన్ కార్డుల పంపిణీ లేకపోవడం ప్రతి మహిళకు నెలకు 2500 ఆర్థిక సాయం అందకపోవడంతో పాటు మహిళలకు 500 కి వంట గ్యాస్ 18 ఏళ్లు నిండిన అమ్మాయిలకు ఉచితంగా స్కూటీలు ఇస్తామన్న కాంగ్రెస్ వావిధానాలు ఏమయ్యా అని ఈ వినతి పత్రం ద్వారా ప్రభుత్వాన్ని ఈగ నిరుద్యోగులకు నెలకు 3000 చొప్పున భృతి చెల్లింపు డిమాండ్ తో పాటు ఉద్యోగ భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ జారీ కాకపోవడం వంటి సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి అమలు పరచాలని మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి శివారెడ్డి మండల ప్రెసిడెంట్ రాజేషయ్య జిల్లా ఉపాధ్యక్షుడు కుర్వ కిష్టన్న శేఖర్ రెడ్డి వేమారెడ్డి పాండు లక్ష్మన్న జనార్ధన్ రెడ్డి సుధాకర్ రెడ్డి సురేష్ నర్సింలు రాముడు వెంకటేష్, చిన్న ఆంజనేయులు రాజశేఖర్ తిమ్మారెడ్డి కృష్ణారెడ్డి ప్రతాప్ రెడ్డి ,తిప్పన చారి శీను శీను మండల బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పై ప్రజలకు అవగాహన



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** జిల్లా డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సిద్దప్ప ఆదేశాల మేరకు రాజోళి ఆఫీసర్ డాక్టర్ మధుబాబు సారథ్యం లో రాజోలి మండల పరిధిలోని తుమ్మిళ్ళ గ్రామము లో టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్ ఆధ్వర్యం లో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సీజనల్ వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా తదితర వ్యాధులు రాకుండగా కీటక జనిత వ్యాధులు కూడా రాకుండా వాటిని నియంత్రించడానికి అలాగే దోమలు వృద్ధి చెందే ప్రాంతాలను గుర్తించి నిర్మూలన చేయాలని చెప్పారు, ప్రతి రోజూ వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి ఏ ఎల్ ఓ ఆంటి లార్వా ఆపరేషన్ సర్వే చేసి జ్వరం వచ్చిన వారికి రక్త నమూనాలు సేకరించి మాత్రలు ఇవ్వాలని ఆయన అన్నారు. నీరు నిల్వ లేకుండా చూడాలని, నీరు నిల్వ ఉన్న గుంతలను మట్టి తో పూడ్చి వేయాలని తెలిపారు. నీటి నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయిల్ బాల్స్ వేయాలని చెప్పారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల చేత మురికి కాలువలో ఉన్న చెత్త చెదారం ను తొలగింపు చేయించారు. తుంగభద్ర నది తీరాన ఉన్న తుమ్మిళ్ల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నది నీటిని వేడి చేసి చల్లారిన తర్వాత త్రాగాలని ఆయన మాట్లాడుతూ తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే ను పాటించాలని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, దోమతెరలు వాడాలని గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, ఆశా లు రాజేశ్వరి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి,గ్రామ సమస్యలను పరిష్కరించాలి

### - సిపిఎం జిల్లా నాయకులు డి ఈశ్వర్



**పెంట్లవెల్లి మేజర్‌న్యూస్:** స్థానిక మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది అనంతరం గ్రామపంచాయతీ కారోబార్ పి. రమణకు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఆ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు డి ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగు నీరు రోడ్లపైనే ప్రవహిస్తుంది అన్నారు. వీధిలైట్లు లేక సిసి రోడ్లు లేక ఈ వర్షాకాలంలో ఏడో వార్డులో రోడ్లన్నీ బూరెదమయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. దోమలు వలన ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. రెండో వార్డు లో లక్ష్మయ్య ఇంటి మీద కరెంటు తీగలు పోవడం వలన వారు భయభ్రాంతులకు గురవుతున్నారని వాటిని వెంటనే తొలగించాలని కోరారు. గ్రామంలో అన్ని వీధుల గుండా బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయాలన్నారు.మట్టి మిద్దెలు ఉన్న వారికి కొత్త ఇండ్లను మంజూరు చేయాలని అన్నారు. వారికి తక్షణమే మాంకాలమ్మ మిట్టల్ దగ్గర ఉన్న సర్వే నెంబర్ 22,27 లో 14 ఎకరాల 30 గుంటల భూమిని ఇళ్ల స్థలాలకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామంలో కంప చెట్లు తొలగించాలని కోరారు. వృద్ధులకు వితంతువులకు ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని ఉపాధి పెండింగ్ కూలీ డబ్బులు ఇవ్వాలని లేనిచో దశల వారి ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు హనుమంతు బాలస్వామి,రామేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన నల్లవోతుల అరవింద్



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని అచ్యుతపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో భారతీయ జనతా పార్టీ యూవ మోర్చా జిల్లా బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ నల్లవోతుల అరవింద్ తమ్ముడు నల్లవోతుల వరుణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఇంచార్జ్ బి గాంధీ, స్కూల్ హెడ్ మాస్టర్ ప్రవీణ్ కుమార్ ,ఆశన్న నాయుడు, మాజీ సర్పంచ్ ఆదిత్య ,తరుణ్, వంశీ, మోహన్, సురేష్, రాజశేఖర్, రమేష్ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ గురుకుల కళాశాలల్లో స్పాట్ కౌన్సిలింగ్ : కళాశాల ప్రిన్సిపాల్ బాలస్వామి



**లింగాల,మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ఎస్సీ గురుకుల జూనియర్ ఒకేషనల్ కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈనెల 26 27 తేదీల్లో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ డి.బాలస్వామి తెలిపారు. 26 నాడు బాలికలకు మహబూబ్ నగర్ (రామిరెడ్డి గూడెం)లో, 27 నాడు కల్వకుర్తి (జేపీనగర్)లో ఉదయం 9 గంటల నుంచి అడ్మిషన్లు ప్రారంభమవుతాయన్నారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట ఎస్ఎస్‌సి షార్ట్ మెమో, టిసి, బోనఫైడ్, కుల, ఆదాయ ధ్రువ పత్రాలు జిరాక్స్ పత్రాలు తీసుకొని రాగలరని తెలిపారు.

## ఈనెల 24 నుండి 30 వ తేదీ వరకు ప్రమాద రహిత వారోత్సవాలు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలు ఈనెల 24 నుండి 30 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని డిపో మేనేజర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాద రహిత వారోత్సవాలలో భాగంగా డ్రైవర్లు, కండక్టర్లు, మెయింటనెన్స్ సిబ్బంది, సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఎస్పీ రాందాస్ తేజావత్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి డైవరు డ్రైవింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సెల్ఫోన్ డ్రైవింగ్ చేయొద్దన్నారు. సరియైన విశ్రాంతి తర్వాతే డ్యూటీకి హాజరు కావాలన్నారు. వనపర్తి డిపోను ప్రమాద రహిత డిపోగా ఉంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో టీ%×% 3 కృష్ణ, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ కృష్ణ, వి కె మూర్తి, డీఆర్ గౌడ్ తదితర డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## నదీ తీర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కృష్ణ మేజర్‌న్యూస్ :** కృష్ణనది తీర పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నవీద్ గురువారం సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కర్ణాటక ఎగువన ఆల్మటి, నారాయణపూర్ డ్యామ్ లో అధిక క్యూసెక్కుల నీరు వచ్చి చేరడంతో గురువారం సుమారు 2లక్షల 50 వేల క్యూసెక్కుల దిగువకు నీటి విడుదల చేయటం వలన అధికారులు ఆదేశాలు మేరకు కృష్ణ మండలం తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నవీద్ తెలిపారు. నదిలో వరద ప్రవాహం పెరగటంతో ప్రజలు ఎవరు నది వైపు వెళ్ళవద్దని హెచ్చరించారు. తీర ప్రాంతాల ప్రజలు భయభ్రాంతులకు లోన కాకుండా భద్రత చర్యలు చేపట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కోరారు.

## లక్ష్య సాధనకు కష్టపడి చదవాలి - అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్యసాధనకు కష్ట పడి చదవాలని స్థానిక సంస్థల జిల్లా అదన కలెక్టర్ మయాంక్ మిత్తల్ సూచించారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ పాఠశాలలోని తరగతి గదులను చూశారు. ఒక గదిలోకి వెళ్ళి డిజిటల్ పాఠ్యాంశాల బోధనను పర్యవేక్షించారు. స్వయంగా అదనపు కలెక్టరే బోర్డుపై అక్షాంశాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతర ఆయన పాఠశాల వంటగదిని, విద్యార్థులకు తయారుచేసిన మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులను అల్పాహారాన్ని, మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, జి సిడిఓ పద్మనళిని, పాఠశాల హెచ్ ఎం, పావని అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ మండలంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ మండలంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్.టి.యూ. ఉపాధ్యాయసభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంఘం మురళి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల తీర్చుటకు విశేషంగా ఎస్టీయూ సంఘం కృషి చేస్తుందని,ప్రతి ఉపాధ్యాయుడు సంఘంలో సభ్యత నమోదు చేసుకోవాలని కోరారు. పెండింగ్లో ఉన్న ఆర్థికపరమైనటువంటి బిల్స్ వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఉపాధ్యాయుల మెడికల్ బిల్లులను,సరెండర్ లీవ్ లను, జిపిఎఫ్,పార్ట్ ఫైనల్ లోన్లను సకాలంలో చెల్లించలేకపోవడం వల్ల ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు.రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్. ఈశ్వరయ్య మాట్లాడుతూ ఎం.ఈ.ఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,అర్హులైన ఉపాధ్యాయులకు,జూనియర్ లెక్చరరులగా మరియు డిప్యూటీ డీఈవోగా కూడా పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి కే.రమేష్ మాట్లాడుతూ ముఖ్యంగా పాఠశాలల్లో సర్వీస్ పర్సన్ లను నియమించి పారిశుధ్య సేవలను మెరుగుదలకు తోడ్పడాలని కోరారు.రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యాయుల సమస్యల సాధనకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ సభ్యత్వ కార్యక్రమంలో జిల్లా నాయకులు మద్దిలేటి, కె కరుణాకర్ రెడ్డి, నాగర్ కర్నూల్ మండల అధ్యక్షులు %ూ%.మధుసూదన్ రెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మీ చుట్టూ తిరగాల... బ్యాంకు చుట్టూ తిరగాలా..?

### - రైతుల ఆవేదన - జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే చేసిన రైతు రుణమాఫీలో కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని వ్యవసాయ అధికారి చుట్టూ తిరగాలా బ్యాంకుల చుట్టూ తిరగాలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని నారాయణపేట మూడో వార్డు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాకర్ల నారాయణమ్మ భీమయ్య మాట్లాడుతూ లక్ష రూపాయల లోపు రుణాలు ఉన్నవారికి మాఫీ చేసిన, కొందరు రైతులు తెలియక వ్యవసాయ అధికారులు బ్యాంకు అధికారులు రైతులను తమ చుట్టూ తిప్పుకుంటూ ఆవేదనకు గురి చేస్తున్నారని ఆమె ఆరోపించారు. రుణమాఫీ కానీ రైతులకు సైతం సరైన సమాధానం చెప్పి అవసరమైన పత్రాలు తెప్పించుకొని రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. రెండవ విడత రుణమాఫీ ఉన్న సందర్భంగా సంబంధిత అధికారులు రైతుల నుండి సరైన పత్రాలు తెప్పించుకొని వారికి సైతం రుణమాఫీ అవకాశం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రైతులకు సరైన సమాధానం చెప్పి వ్యవసాయ అధికారి కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి, రైతులకు పూర్తి సమాధానం చెప్పి న్యాయం చేయాలని వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ కు వినతి పత్రం అందజేసినట్లు కాకర్ల నారాయణమ్మ భీమయ్య తెలిపారు. ఇందుకు స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ వ్యవసాయ కార్యాలయంలో రైతుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఏవో కు ఆదేశాలు ఇచ్చినట్లు కాకర్ల నారాయణమ్మ తెలిపారు.

## రైలు నిలుపుదల చేయాలని మెమోరాండం అందజేత





**కృష్ణ మేజర్‌న్యూస్:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రత్యక్షంగా సమావేశాల సందర్శనకు ఢిల్లీ బయలుదేరి వెళ్లిన మండల బిజెపి నాయకులు గురువారం కేంద్రహోం శాఖ సాహాయక మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం మండలంలో రైల్వేస్టేషన్ లో కోవిడ్ 19 నుంచి పలు రైళ్ళను నిలుపకపోవడంతో నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ప్రయాణికులు సరిహద్దు గల విద్యార్థులు,తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కృష్ణ రైల్వేస్టేషన్‌లో ముఖ్యమైన పలు రైలు నిలుపుదలతో పాటు మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో అంతర్గత రోడ్లు నిర్మాణాలు చేపట్టాలని పలు సమస్యల పరిష్కారం కోసం మండల బిజెపి నాయకులు ఎంపి, కేంద్ర మంత్రికి మెమోరాండం అందజేశారు. అనంతరం ఎంపీ, కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మండల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సోమ శేఖర్ గౌడ్, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప, రాఘవేంద్ర,రాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యంకు ఘన నివాళులు



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం 67వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. చికూరి శివ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ సింగిల్ విండో చైర్మన్ పిట్టల మురళి, సిపిఎం నాయకులు తెలుగు సత్తయ్య, మాజీసర్పంచ్ రేణుక మాట్లాడుతూ ఎర్రసత్యం (మరాఠీ సత్యనారా యణ) కు నిరుపేదల పక్షపాతి అని కొనియాడారు. అదే విధంగా బీసీలలో అత్యధిక శాతం ముదిరాజ్ బిడ్డలకు అన్యాయం జరుగుతుం దని, బిసి డి గ్రూప్ నుండి ఏ గ్రూపుకు మార్చాలని, ముదిరాజులు ఉన్న గ్రామాలలో ముదిరాజ్ సోదరులందరికీ నీటి వనరులపై అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చికూరి శివ, వీడియో శ్రీనివాస్, కె.శాంతయ్య, బత్తుల నర్సింలు, చంద్రమౌళి, ఎడ్ల బాబన్న, కటమోని బాలు, లక్ష్మమ్మ గడ్డి పండు, మురళీకృష్ణ పండ్ల శేకర్, అనంత కిషోర్, రాఘవేందర్, శ్రీనివాసులు, రాధా కృష్ణ, టవర్ శివ, పద్మా కృష్ణ,వెంకటేష్ మేస్త్రీ, శ్రీను, గోనెలరాము, శ్రీధర్, పాల్గొన్నారు.

## అంగన్వాడీ భవనంపై విచారణ జరిపించాలి : గ్రామస్థుడు ఆశన్న



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో అంగన్వాడీ భవనం అనతి కాలంలోనే శిథిలావస్థకు చేరుకుంది అని సూర్య దినపత్రికలో వచ్చిన వార్తకు గ్రామస్థులు స్పందించి ఆ గ్రామ నాయకులు నెత్తి కొప్పుల ఆశన్న ఖండించారు.భవనం అనతి కాలంలోనే శిథిలావస్థకు రావడానికి కారణం ఏమిటి అని విచారం వ్యక్తంచేశారు.భవనాన్ని కట్టిన పదహారేళ్ళకే శిథిలావస్థకు వచ్చింది అంటే కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా కట్టారు కాబట్టి సంబంధించిన అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.లక్షల రూపాయలు వెచ్చించి ప్రభుత్వం అంగన్వాడీ భవనం నిర్మాణం చేపట్టారు అని ఆ కట్టడం కొందరి నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరును బట్టి ఇంతటి స్థాయిలో దిగజారింది అని అన్నారు.అంగన్వాడీ భవనంపై విచారణ చేయకపోతే భారీ ఆందోళనకు దిగుతామని డిమాండ్ చేశారు.

## నెక్స్ట్ చైర్మన్ ఎవరు?

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** రాష్ట్ర చరిత్రలోనే జడ్చర్ల మున్సిపాలిటీ ది ప్రత్యేక స్థానం గా ఉంటుంది. మున్సిపల్ చైర్ పర్సన్ పై స్వపక్షమే అవిశ్వాసం పెట్టడమే ఈ చరిత్ర కారణం. మొత్తం 27మంది మున్సిపాలిటీ పాలక వర్గం సభ్యులు ఉండగా, అందులో బిఆర్ఎస్పార్టీకి దాదాపు 20మంది కౌన్సిలర్లు ఉన్నారు. అందులో ఒక్క చైర్ పర్సన్ మినహాయిస్తే 19మంది సొంత పార్టీ నాయకులే. ఇక కాంగ్రెస్ పార్టీ కి 6మంది కౌన్సిలర్లు ఉండగా బిజెపి పార్టీ కి ఒక్కరు ఉన్నారు. ఇక అసలు విషయానికి వస్తె 26మందిలో ఏఒక్క కౌన్సిలర్ మద్దతు కూడా కూడగట్టు కోలేని పరిస్థితిలో చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ ఉండటమే శోచనీయం. కేవలం మూడేళ్లలో ఇంత పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు ఎదుర్కొని.. అవిశ్వాసంలో ఏ ఒక్కరూ కూడా మద్దతు తెలపక పోవడానికి మించిన దౌర్భాగ్యం మరొకటి ఉండదు. కనీసం రేపు రాబోయే చైర్ పర్సన్ అయిన సరైన వారా లేక ఇలాగే ఉంటారా అనే అనుమానాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి.

## సీఎం బహిరంగ సభను విజయవంతం చేయండి : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్న్యూస్:** ఈనెల 28న కల్వకుర్తి పట్టణంలో నిర్వహించ తలపెట్టిన సీఎం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిపిసిసి అధికార ప్రతినిదులు ఠాకూర్ బాలాజీ సింగ్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఆనంద్ కుమార్, అశోక్ రెడ్డి, యట నరసింహ, రాంరెడ్డి, మోతీలాల్ నాయక్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, సంతు యాదవ్, వివిధ మండలాల నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎక్స్పో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** 26 27 28 తేదీలలో హైదరాబాద్ ఎల్బి నగర్ కె.వి.ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగే కార్యక్రమానికి తెలంగాణ ఫోటో అండ్ వీడియో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎక్స్పో ర్ పిక్చర్ ఫోటో వీడియో గ్రాఫర్లు పాల్గొనాలని శాంతినగర్ ఎస్ఐ సంతోష్ చేతుల మీదుగా పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ తాలూకా అసోసియేషన్ అధ్యక్షులు కే రామకృష్ణ వడ్డేపల్లి మండల అసోసియేషన్ అధ్యక్షులు శాంతిరాజు. రమేష్. జాన్. రవి. రాజ్ గౌడ్ .జోసెఫ్. శివ .రాము, తిరుమలేష్. రషీద్. పాల్గొన్నారు.

## హిమోఫిలియా బాధితులకు అవగాహన



**పాలమూరు మేజర్ న్యూస్:** హిమోఫిలియా బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తాం అనే నినాదంతో హిమోఫిలియా వేల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జిల్లా వైద్యశాల జనరల్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నజ్మ హిమోఫిలియా వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న వైద్య సేవలను వివరించారు.శరీరంలో అంతర్గత రక్తస్రావం జరిగినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఇంటాస్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ సామాజిక బాధ్యత కింద సమకూర్చిన సుమారు 7 లక్షల విలువైన ఫ్యాక్టర్ 8 ఇంజిక్షన్ లను 30 మంది హిమోఫిలియా బాధితులకు పంపిణీ చేశారు. వ్యాధిబాధితులకు గాయాలు కాకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ గణేష్ ,పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ నాగేష్, డాక్టర్ శ్రీపాల్ హిమోఫిలియా లక్షణాలు, సకాలంలో చేపట్టాల్సిన వైద్యం సేవలను వివరించారు.ప్రభుత్వం జారీ చేసిన ఆర్ పి డబ్ల్యూ 2016 ప్రకారంగా దివ్యాంగ సర్టిఫికెట్లు జారీ చేయాలని జిల్లా హిమోఫిలియా సొసైటీ కార్యదర్శి సతీష్ కుమార్ కోరారు. కార్యక్రమంలో హిమోఫిలియా హైదరాబాద్ సొసైటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ రజాక్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివకుమార్, సతీష్ కుమార్ ఇంటాస్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ అసోషియేట్ కరుణాకర్,కౌన్సిలర్ సుజాత పాల్గొన్నారు.

# వృధాగా డంపింగ్ యార్డులు

## - అమలుకు నోచుకోని చెత్త సేకరణ నుండి సంపద



**నవాబ్పేట మేజర్న్యూస్:** స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) పథకం అమలులో భాగంగా గ్రామాలలో నిర్మించిన డంపింగ్ యార్డులు వృధాగా మారాయి.గ్రామాలలోని ఇళ్ల నుండి తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి ఆ చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించి అందులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థలంలో ఆ చెత్త నుండి అట్ట ముక్కలు, సీసాలు-గాజు వ్యర్థాలు, ప్లాస్టిక్ బాటిల్ల-వ్యర్థాలు, ఇనుము, ఇతర మెటల్ వ్యర్థాలు వేరుచేసి వాటిని ఆ డంపింగ్ యార్డ్ లో వేరు వేరుగా తయారుచేసిన అరలలో వేసి చెత్త సేకరణ ద్వారా సంపద తయారు చేయాలనే ఉద్దేశంతో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని గ్రామాల సమీపంలో డంపింగ్ యార్డులను కోట్లాది రూపాయలు వెచ్చించి చూడముచ్చటగా నిర్మించారు. వాటిని ఏర్పాటు చేసిన తర్వాత కొన్నాళ్లు గ్రామ పంచాయతీల పారిశుద్ధ్య కార్మికులు ప్రభుత్వం సూచించిన విధంగానే చేశారు. రాను,రాను అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరు కూడా ఆ విషయం గురించి పెద్దగా పట్టించుకోకపోవడంతో గ్రామపంచాయతీల సిబ్బంది గ్రామాలలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించడమే మానివేశారు. అంతేకాక గ్రామాలలో ఎంతో శ్రద్ధాసక్తులతో ప్రజల నుండి సేకరించిన చెత్తాచెదారాన్ని గ్రామాలకు ఆరుబయట ఎక్కడో ఒక చోట పారబోసి తమ పని అయిందనిపించుకుంటున్నారు. గ్రామాలకు పర్యటనల నిమిత్తం అధికారులు వెళ్తున్నా కూడా వారు ఈ డంపింగ్ యార్డుల వినియోగం చెత్త నుండి సంపద తయారీల గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రజలు కూడా చూసి చూడనట్లు ఊరుకుంటున్నారు.దాంతో ప్రభుత్వ స్వచ్ఛ మిషన్ లక్ష్యం నెరవేరడం లేదు.డంపింగ్ యార్డులను సద్వినియోగం చేసుకొని చెత్త నుండి సంపదను తయారు చేస్తే ఈ పథకం ఉద్దేశ్యం,లక్ష్యం నెరవేరే అవకాశం ఉంది. అందుకోసం గ్రామీణ ప్రాంతాల్లోని పారిశుద్ధ్య కార్మికులకు ఈ విషయం గురించి మరోసారి అవగాహన కల్పించడంతోపాటు దాని అమలు తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది.

## సీఎం పర్యటనకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి : కలెక్టర్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 28న కల్వకుర్తి పట్టణానికి రానున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. వెల్దండ మండలం కొట్ర గేటు వద్ద ఏర్పాటు చేసిన కేంద్ర మాజీ మంత్రి, దివంగత సూదిని జైపాల్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు, విగ్రహ పరిసరాలను పూల మొక్కలతో సుందరంగా తీర్చిదిద్దాలని, పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు, అనంతరం కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించే బహిరంగ సభ ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలించారు, వివిఐపి గ్యాలరీ, ముఖ్యమంత్రి సభ స్థలం, ప్రజలకు కావలసిన ఏర్పాట్లు తదితర అంశాలను అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు, ముఖ్యమంత్రి సభ వేదికను రానున్న మూడు రోజులపాటు వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుకూలమైన సభా స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో శ్రీను నాయక్, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, వెల్దండ తాహసిల్దార్ రవికుమార్, కల్వకుర్తి తాహసిల్దార్ ఇబ్రహీం తదితరులు ఉన్నారు.

# మండల స్థాయి కార్యవర్గ సమావేశం

## - రాబోయే ప్రాంతీయ ఎన్నికల్లో బిజెపి కీలకంగా మారుతుంది





**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు. నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ గద్వాల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శివారెడ్డి హాజరయ్యారు. మండల కార్యవర్గ సమావేశంలో శివారెడ్డి మాట్లాడుతు కేంద్రం ప్రభుత్వం మూడవ సారి అధికారం లోకి వచ్చిన సందర్భంగా మొట్టమొదటగా మండలం కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు పార్లమెంట్ ఎన్నికల్లో ధరూర్ మండలంలో అత్యధిక మెజారిటీ ఇచ్చిన%శీ%దుకు ప్రజలకు పార్టీ కార్యకర్తలకు నాయకులకు అభినందనలు తెలిపారు. ప్రజలలో బిఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీలు రెండు ఒకటేనని ఇచ్చిన హామీలను అమలు పరచడంలో విఫలం చెందారని పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మన వైపే ఎక్కువ ముగ్గు చూపారని కాబట్టి రాబోయే ప్రాంతీయ ఎన్నికల్లో బీజేపీ పార్టీ భారీగా విజయంసాధించే విధంగా కార్యకర్తలు అందరూ కష్టపడి ఇష్టం తో అందరూ కలిసి పనిచేయాలి అదే విధంగా నరేంద్ర మోడీజీ ఇస్తున్న టు వంటి ప్రతి పథకాలు ప్రజలలోకి తీసుకొని వెళ్లాలి రాబోయే లోకల్ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే విధంగా పోరాడాలి అని చెప్పడం జరిగింది. అదే విధంగా సాగర సంగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పొందు నియమితులైన సందర్భంగా ధరూర్ బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులు ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శివారెడ్డి మండల ప్రెసిడెంట్ రాజేష్ అయ్యా జిల్లా ఉపాధ్యక్షుడు కురువ కిష్టన్న వేమారెడ్డి శేఖర్ రెడ్డి పాండు లక్ష్మన్న జనార్దన్ రెడ్డి సుధాకర్ రెడ్డి సురేష్ నర్సింలు రాముడు వెంకటేష్ చిన్న ఆంజనేయులు రాజశేఖర్ తిమ్మారెడ్డి కృష్ణారెడ్డి ప్రతాపరెడ్డి తిప్పన్న చారి శీను మండల బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన యువకుల కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన ఉప్పబుడి సాయన్న కుమారుడు కాశీమన్న రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై చికిత్స పొందుతూ మృతి చెందిన యువకుని కుటుంబ సభ్యులను మరియు గద్వాల పట్టణంలోని రాతి బురుజు కు చెందిన మోహన్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన యువకుడి కుటుంబ సభ్యులను మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పరామర్శించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి, జమ్మిచేడు ఆనంద్,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, కుర్వ శ్రీనివాసులు,మహ్మద్ ఇసాక్, నాగేంద్ర యాదవ్, డిటిడిసి నర్సింహులు, జమ్మిచేడు ఆనంద్,కరాటే సత్యం, ప్రభాకర్, యపదిన్నె నర్సింహులు,నంబర్ నర్సింహులు, దడవాయి నర్సింహులు తదితరులు ఉన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్గా పల్లెపాగ ప్రశాంత్ ఎన్నిక



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండల నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ ఎన్నికయ్యారు. గురువారం దేశి పెంటన్న యాదవ్. ప్రేమ్కుమార్. భాస్కు వెంకటేష్. ఈశ్వర్లు పల్లెపాగ ప్రశాంత్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## గోల్డ్ మెడల్ సాధించిన సహస్ర రెడ్డి




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా శ్రీదేవి శ్రీధర్ రెడ్డిల కుమార్తె, సీనియర్ జర్నలిస్ట్ జనార్దన్ రెడ్డి మనవరాలు సహస్ర రెడ్డి 2020 -24 సంవత్సరానికి గాను విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీ లో సిఎస్ కంప్యూటర్, సైబర్ సెక్యూరి టీ విభాగంలో క్లాస్ ఫస్టు గాను గోల్డ్ మెడల్ సాధించింది. ఈ గోల్డ్ మెడల్‌ను బుధవారం గీతం యూనివర్సిటీ వారు నిర్వహించిన కార్యక్రమంలో ఫార్మర్ మేనేజింగ్ డైరెక్టర్ శిల్ప గుప్తా, గీతం యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ చేతుల మీదుగా, డిగ్రీ సర్టిఫికెట్, ర్యాంక్ కార్డ్ అందుకున్నట్లు తెలిపారు. గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా అపార్ట్మెంట్ యజమానులు , జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## నూతన ఎస్సైగా శివ నాగేశ్వర్ నాయుడు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** నూతన ఎస్సైగా శివ నాగేశ్వర్ నాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు మండల ప్రజల ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో కృషి చేస్తానన్నారు మండలంలో అసాంఘిక కార్యక్రమాలు జూదం అక్రమ ఇసుక తరలింపు తదితర వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు మండల ప్రజలు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు అనంతరం పోలీస్ సిబ్బంది ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపారు ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై జయప్రద్ నాగర్ కర్నూల్ కు బదిలీ అయ్యారు. భూత్పూర్ లో పనిచేస్తున్న ఎస్ఐ మిడ్జీలకు బదిలీపై వచ్చారు.

## ట్రాక్టర్ పైనుంచి కింద పడి వ్యక్తి మృతి



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అడవి సత్యరం గ్రామానికి చెందిన రైతు అంజప్ప వద్ద కూలి నిమిత్తం కేటి దొడ్డి మండలానికి చెందిన దొబ్బ ఈరప్ప వయస్సు 55 సంవత్సరాలు బుధవారం రోజు ఉదయము సమయంలో ట్రాక్టర్ ట్రాలీలో వేసిన వరి నాటుని పట్టుకొని కూర్చున్న దొబ్బ ఈరప్ప, ట్రాక్టర్ డ్రైవర్ అంజప్ప అజాగ్రత్తగా నడపడం వలన,ట్రాక్టర్ పై నుంచి దోబ్బ ఈరప్ప కింద పడి తలకు గాయం అయినది. వెంటనే అతనిని మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుండి మెరుగైన వైద్యం కొరకు బుధవారం మధ్యాహ్నం రాయచూరు లోని రిమ్స్ ఆస్పత్రికి తరలించగా బుధవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో చికిత్స పొందుతూ చనిపోయినాడు. ఇట్టి విషయంపై మృతుని కుమారుడు నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు యస్.ఐ యం.డి ఖాదర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యంకు నివాళులు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మండల కేంద్రంలోని బీసీ సేన కార్యాలయంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎర్ర సత్యం ఎమ్మెల్యేగా కొంతకాలమే పనిచేసినా జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేశారని, నిరంతరం నిరుపేదల పక్షానా నిలిచిన సంఘ సేవకుడని ఆయన సేవలను కొనియాడారు. జడ్చర్ల పట్టణంలో బస్ డిపో ఏర్పాటు కోసం కృషి చేశారని, ఆయన జ్ఞాపకార్థం జడ్చర్లలో బస్ డిపో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమం లో బీసీసేన మండల అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు, జిల్లా నాయకులు గోపాల్, మాచారం శ్రీనివాస్, నియోజవర్గం ప్రధాన కార్యదర్శి లింగంపేట్ శేఖర్, ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి, గోనెలరాధాకృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు భీమ్ రాజ్, నాగయ్య, వెంకటేష్, రాములు, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## దాసరి పల్లి గ్రామానికి బస్సు రావాలి : గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ధర్నా




**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండలంలోని దాసరపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్ సర్వీస్ ను నడపాలంటూ గ్రామానికి చెందిన గ్రామస్తులు డిమాండ్ చేస్తూ గురువారం ఆత్మకూరు దేవరకద్ర ప్రధాన రహదారిపై గ్రామ గేటు వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ప్రతిరోజూ అర కిలోమీటర్ మేర కాలినడకన రావాలంటే ఇబ్బందిపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి ఆందోళన సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు ధర్నా స్థలానికి చేరుకుని మహబూబ్ నగర్ డిపో మేనేజర్ సుజాత తో దాసర్ పల్లి గ్రామస్తుల డిమాండ్ ను వివరించగా డిపో మేనేజర్ వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులుధర్నాను విరమించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి జయంతి



**మరికల్ మేజర్‌న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో గురువారం అమరచింత మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి 77వ జయంతి వేడుకలు మరికల్ పట్టణంలో ఇందిరాగాంధీ చౌరస్తా లో నారాయణ పేట జిల్లా డీసీసీ అధ్యక్షులు కే.ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వీరారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం కే ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వీరారెడ్డి సేవలను కొనియాడారు. మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బెళగొంది వీరన్న, గొల్ల కృష్ణయ్య, అంజిల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఎల్.రాములు, గోవర్ధన్, బొంత మొగిలి, సూరిటీ చెన్నప్ప, గొల్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జాబ్ క్యాలెండరు విడుదల చేయాలని బీజేవైఎం చేపట్టిన రాష్ట్ర వ్యాప్త కార్యక్రమం నేపథ్యం లో గురువారం జడ్చర్ల బీజేవైఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జడ్చర్ల టౌన్ ప్రెసిడెంట్ పిట్టల నరేష్ . బీజేవైఎం టౌన్ జనరల్ సెక్రెటరీ భరత్ గౌడ్, సాయి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీ అమలు చేయడంలో విఫలం అయిందని అన్నారు. లా అండ్ ఆర్డర్ చేతిలో పెట్టుకొని అక్రమంగా అరెస్టులు చేయడం తగదన్నారు. జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయకపోతే ఉద్యమాన్ని ఇంకా తీవ్రతరం చేస్తామని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుంటే అసెంబ్లీనీ ముట్టడిస్తమన్నారు. పెండింగులో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్ మెంట్ 6,500 కోట్లు విడుదల చేయాలని, గ్రూప్ 1 లో 1 ఈస్ట్ 100 క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు.

## మెడికల్ క్యాంపులు నిర్వహణ



**ధన్వాడ మేజర్ న్యూస్:** ధన్వాడ మండల కేంద్రంలోని మడల్ స్కూల్ మరియు కెజిబివి స్కూల్ లో చదువుతున్న నాలుగవ తరగతి విద్యార్థులకు స్టాప్ 12 మందికి రక్త పరిక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో డాక్టర్ కాడం కిర్తి మరియు డాక్టర్ మునిర్ అమ్మద్ ఎం పి హెచ్ ఓ కతలప్ప ల్యాబ్ టెక్నీషియన్ నరేష్ పాలుగొన్నారు.

## అన్నదాత హర్షించేలా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ - కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత



**గద్వాల మేజర్ న్యూస్ :** వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ అన్నదాతలకు ఆలంబనగా నిలుస్తూ ప్రజాప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ నూటికి నూరు శాతం రైతు పక్షపాత బడ్జెట్ అని అన్నదాత హర్షించేలా. సకల జనులు మురిసేలా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ను కేటాయించిదని మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత అన్నారు. ప్రజా ప్రభుత్వం రూ.2,91,159 కోట్లు 2024-2025 వార్షిక బడ్జెట్ కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సిఎం,ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క లకు రాష్ట్ర మంత్రులకు తెలంగాణ ప్రజల తరపున హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు బీమా చేసుకొనే రైతులు ధీమాగా ఉండాలి
### - రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ
### - మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి



**లింగాల, మేజర్ న్యూస్:** రైతు భీమా చేసుకొని రైతులు ధీమాగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వల్లభాపూర్ గ్రామ రైతు వేదికలో రైతు బీమా దరఖాస్తులను రైతుల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జూన్ 28వ తేదీ నాటికి కొత్తగా వచ్చిన పట్టాదారు రైతులు 562 మంది ఉన్నారని తెలిపారు. వీరందరూ ఆగస్టు 4 నాటికి సంబంధిత రైతు వేదిక వద్ద దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ఫారం తో పాటు రైతు పట్టాదారు పాసు పుస్తకం కాని తహసిల్దార్ డిజిటల్ సంతకం అయినా డి.ఎస్ పత్రం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు( నామిని మైనర్ అయితే అప్పాయింటి మేజర్ అయి ఉండాలి. వీరిద్దరివి ఆధార్ కార్డు జిరాక్స్ లు ఏఈఓ కి ఏఈఓ సమక్షంలో దరఖాస్తు మీద సంతకం చేసి ఇవ్వాలి.) 14 ఆగస్టు 1965 నుండి 14 ఆగస్టు 2006 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే ఈ రైతు బీమా కి అర్హులు. ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు ఉన్న రైతులు మాత్రమే బీమా చేసుకోవాలి. వీరితోపాటు, ఇంతవరకు రైతు భీమా చేసుకొనని రైతులు మాత్రమే రైతు బీమా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గతంలో రైతు బీమా చేసుకున్న రైతులు రైతు బీమా లో మార్పులు చేర్పులు ఆధార్ లో లేదా నామిని చనిపోతే మార్పుల కొరకు మాత్రం ఈనెల 30 తుది గడువు లోగా చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారిని శ్రీనిధి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కృష్ణ మేజర్‌న్యూస్:** ఎగువ కురుస్తున్న భారీ వర్షాలకు ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాల నుంచి 2లక్షల 50 వేల క్యూసెక్కుల నీటిని దిగువ కృష్ణ నదికి విడుదల చేయటంతో గురువారం మండల కేంద్రంలోని పుష్కరఘాట్ దగ్గర మండల తహశీల్దార్ దయాకర్ రెడ్డి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. కృష్ణతో పాటు నదీ పరివాహక ప్రాంతాల తంగిడిగి, కుసుమూర్తి, గుర్జాల్, ముడుమాల్, మురహరి దోడ్డి, టైరోడ్ పలు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ సూచించారు. ఎవరు కూడా నది వైపు సెల్ఫీలు, వీడియోలంటూ వెళ్ళకుడదన్నారు. ముఖ్యంగా నది వరద ప్రవాహం ఎక్కువ ఉండటంతో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. మండల గిర్దవారి అమర్నాథ్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## సుంకిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిజెపి నాయకులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పరిపాలన కు ఆకర్షితులై గుండూర్ బిజెపి యువజన నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, అనంతరం సుంకిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు, రైతులకి 2 లక్షల రుణమాఫీతో రైతన్నల కుటుంబాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషాన్ని నింపారని తెలిపారు. మన ప్రాంత ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రజాభిమానాన్ని చురగొంటూ ప్రజా పాలన అందించడంతో యువకులు కాంగ్రెస్ లో చేరేందుకు ముందుకు వస్తున్నారన్నారు, పార్టీలో చేరిన వారిలో భాషమోని జానీ, సంపంగి రాజేందర్, పోతరపల్లి కిరణ్, ఓర్సు లక్ష్మయ్య, పోతరపల్లి పరుశరాములు, సంపంగి శేఖర్, తుమ్మల అశోక్, గోరటి విజేందర్, బండి శేఖర్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్నమందడి గ్రామానికి చెందిన జెనిగె పెద్ద రాములు మృతి చెందాడు. ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి తెలుపగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మృతుని దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో మాజీ ఉపసర్పంచ్ డి శ్రీనివాస్ యాదవ్ , మాజీ సర్పంచ్ కురుమూర్తి, కాంగ్రెస్ నాయకులు రమేష్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ జానకి



**పాలమూరు మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్త పడాలని ఎస్పీ డి జానకి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, టెక్నాలజీని వాడుకుని సైబర్ నేరగాళ్లు, ప్రజలకు తెలియకుండానే వారి డబ్బులను దోచుకుంటున్నారని తెలిపారు. ప్రజలు ఎవరు అనవసరమైన లింక్‌లు క్లిక్ చేయొద్దని, ఓటీపీ, పాస్‌వర్డ్‌లు ఎవరికీ చెప్పొద్దని పేర్కొన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్‌లు, లింకులు, ఈ-మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని ఆమె ప్రకటనలో పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దని ప్రకటన వివరించారు.గుర్తు తెలియని, అపరిచిత వ్యక్తులతో ఫోన్‌కాల్స్, వాట్సాప్, ఫేస్ బుక్ చాటింగ్‌కు దూరంగా ఉండాలని, ఓటీపీలు వస్తే ఎవరికీ చెప్పవద్దని సూచించారు. లాటరీలు, బ్యాంకుల రివార్డు పేరిట, జాబ్స్, కమీషన్లు, డిస్కౌంట్ల పేరుతో సులభంగా డబ్బు సంపాదించుకోవచ్చని ప్రజలకు ఆశ చూపి మోసం చేస్తున్నారని తెలిపారు. బ్యాంక్ నుంచి మట్లాడుతున్నామని, ఆధార్ నంబర్ చెప్పండని,మీ ఏటీఎం పని చేయడం లేదని, కారు గెల్చుకున్నారని, మనీ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో, క్రెడిట్ కార్డులిమిట్ పెంచుతామని ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తూ తెలియకుండానే డబ్బులు కాజేస్తున్నారని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు గోల్డెన్ అవర్ (గంటలోపు) కాల్ చేసి వివరాలు తెలపాలన్నారు. మహబూబ్నగర్ సైబర్ సెక్యూరిటీ ఇంస్టాగ్రామ్ ని ఫాలో అయితే ప్రతినిత్యం అప్డేట్స్ ఇస్తామని తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ రెండు రోజుల జైలు శిక్ష తో పాటు ఒక్కొక్కరికి వంద రూపాయల జరిమానా విధించడం జరిగిందని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. గురువారం ఎస్సై తెలిపిన వివరాలు కల్వకుర్తి పట్టణం హనుమాన్ నగర్ కాలనీకి చెందిన ఎండి ధర్వేష్, తెలకపల్లి మండలం గౌరారం గ్రామానికి చెందిన ఇరమయ్య పరుశురాం కు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుకోవడం జరిగిందని ఎస్సై మాధవరెడ్డి వెల్లడించారు, ఇరువురిని కోర్టులో హాజరు పరచగా కల్వకుర్తి న్యాయమూర్తులు జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు, మద్యం తాగి వాహనాలు నడప రాదని ప్రజలకు సూచించారు.

## జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్

### - 75.1 తులాల బంగారం, 35 తులాల వెండి వస్తులు, 4 లక్షల నగదు రికవరీ - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్






**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లాలోని మక్తల్, మరికల్, నారాయణపేట లో దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. రాత్రి సమయంలో ప్రజలు గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఒంటిగంట నుండి నాలుగు గంటల మధ్యలో దొంగతనాలు చేసి దొరికిన సొమ్ముతో జల్సాలు చేస్తూ, పేకాట ఆడుతూ, షార్ట్ ఫిలిం తీస్తూ, డబ్బులు అయిపోయాక మళ్ళీ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు పోలాకి అప్పలనాయుడు అలియాస్ నాయుడు ( 43) వృత్తి కారు డ్రైవింగ్, చేపనపేట గ్రామం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నిందితుని వివరాలు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ పత్రికా సమావేశం ఏర్పాటు చేసి నిందితుని వివరాలు వెల్లడించారు. నిందితుడు జూన్ 4 న మరికల్లో, నారాయణపేటలో జులై 7, 8 తేదీన మక్తల్లో మండలంలోని సంఘం బండ ద్వారకా నగర్ లో అర్ధరాత్రి చొరికి పాల్పడ్డాడు. నిందితుడు దొంగతనాలు చేయడానికి ఇంట్లోని చిన్న చిన్న వస్తువులను ఉపయోగిస్తూ తాళాలను సులువుగా ఓపెన్ చేస్తూ చోరీలకు పాల్పడేవాడు. గురువారం ఉదయం మక్తల్ శివారులో వాహనాల తనిఖీల్లో నిందితుని పట్టుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు. నిందితుడు దొంగతనాలు, చోరీలకు పేరు మోసిన నేరస్థుడు అతడు గతంలో హైదరాబాదు, రాచకొండ, సైబరాబాద్ ప్రాంతాల్లో పలు దొంగతనాల కేసుల్లో నిందితుడిగా జైల్లో శిక్ష అనుభవించి 2021లో జైల్ నుండి బయటికి వచ్చిన తర్వాత మళ్లీ చోరీలకు పాల్పడుతూ ఐదు నెలల వ్యవధిలో మక్తల్, మరికల్, నారాయణపేటలో పట్టణాల్లో 06 చోరీలు చేసి భారీగా బంగారం, వెండి ఆభరణాలు, కొంత నగదు దోచుకెళ్లినట్లు నిందితుడు అంగీకరించాడు ఈ 06 కేసులలో 75.1 తులాల బంగారం, 35 తులాల వెండి వస్తులు, (4,00,000/-) నాలుగు లక్షల నగదు రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. డిఎస్పీ ఎన్ లింగయ్య పర్యవేక్షణలో దొంగతనాల కేసుల్లో నేరస్తుని పట్టుకోవడంలో బాగా పనిచేసిన మక్తల్, మరికల్ సిఐలు చంద్రశేఖర్, రాజేందర్ రెడ్డి, ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి, మురళి, కానిస్టేబుల్స్ రవీంద్రనాథ్, తిరుపతి రెడ్డి నరేష్ యాదవ్, అశోక్ కుమార్, శ్రీకాంత్ ఐటికోర్ శ్రీనివాసులు లను ఎస్పీ అభినందించి రివార్డు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్బిసిఐ రామ్ లాల్, ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వైదీక పాఠశాలలో సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన షి టీమ్




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం నారాయణపేట జిల్లా కేంద్రంలోని వైదీక హైస్కూల్లో విద్యార్థులకు షి టీం ఆధ్వర్యంలో పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు, సమీనా మాట్లాడుతూ విద్యార్థులకు షి టీమ్ విధులపై, చదువుపై శ్రద్ధ, భవిష్యత్తులో ఉన్నత చదువులు, క్రీడలు తదితర అంశాలపైన అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు సోషల్ మీడియాలో ఎక్కువసేపు కాలక్షేపం కాలక్షేపన చేయకుండా పిల్లలు బాగా చదవాలని, సోషల్ మీడియాలో ఎక్కువసేపు ఉన్న పిల్లలు చదువుపై కాన్సెంట్రేట్ చేయలేరు అని భవిష్యత్తులో నష్టపోయే అవకాశ అవకాశం ఉంది అలాగే అమ్మాయిలపై అఘాయిత్యాలు జరిగితే చర్యలు తప్పవు అని వివరించడమైనది. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి, ఈవ్ టీజింగ్ గాని ర్యాగింగ్ గాని అమ్మాయిలను ఫాలో అవ్వడం గాని అమ్మాయిలతో అసభ్యంగా మాట్లాడిన వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన చేతుల ద్వారా గాని కంటిచూపుతో గాని సైగలు చేసిన చట్టరిత్త నేరమని ఇట్టి విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే విద్యార్థులు అత్యవసర సమయంలో జిల్లా షి టీమ్ నంబరు 8712670398 కాల్ చేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సైబర్ క్రైమ్ జరిగినట్లయితే డబ్బు రూపకంగా నష్టపోయినట్లయితే వెంటనే 1930 కాల్ చేయాలని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, ఉపాధ్యాయులు మరియు షీ టీం పోలీసులు బాలరాజ్, సమిన, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత





**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండలం గంగన్ పల్లి గ్రామానికి చెందిన గిర్నీ జంగిలమ్మ వ్యవసాయ పొలం వద్ద పనిలో నిమగ్నమై విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఆమె కుటుంబ సభ్యులను,కొండాపురం గ్రామానికి చెందిన వడ్డె గోవింద్ కుమారుడు నర్సింహులు విద్యుత్ షాక్ తో మృతి చెందిన యువకుడి కుటుంబ సభ్యులను మరియు కొండాపురం గ్రామానికి చెందిన వడ్డె సవారమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతురాలు కుటుంబ సభ్యులను మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత పరామర్శించారు. విద్యుత్ షాక్ తో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఆదుకుంటామని,సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు మృతుల కుటుంబ సభ్యులను త్వరితగతిన నష్టపరిహారం అందేలా కృషి చేయాలని సరిత సూచించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి, జమ్మిచేడు ఆనంద్,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, కుర్వ శ్రీనివాసులు,నరేష్,నరం రంగారెడ్డి, వడ్డె వెంకట్రాములు,బి.మహానంది రెడ్డి,గంగన్ పల్లి చిన్న నర్సింహులు, నందిన్నె వెంకటేష్,రాఘవేంద్ర, ఆంజనేయులు,రామన్ గౌడ్,బంగి నవీన్,కావలి జయన్న,గడ్డమిద్ది ఆంజనప్ప,పల్లెన్న తదితరులు ఉన్నారు.

## మంచి చెడు స్వర్శపై తల్లిదండ్రులు పిల్లలకు వివరించాలి

### - మైనర్ డ్రైవింగ్ పై అవగాహన - ఎస్సై పబ్బతి రమేష్



**చిన్నంబావి మేజర్ న్యూస్:** మండల కేంద్రం లోని పెద్దదగడ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఈ రోజు మైనర్ డ్రైవింగ్, బాల్యవివహాలు మరియు మంచి చెడు స్వర్శపై అవగాహన కార్యక్రమం లో ఎస్సై పబ్బతి రమేష్ మాట్లాడుతూ. అభంశుభం తెలియని చిన్నారులపై లైంగిక దాడి జరుగుతుందని చాలా సందర్భాల్లో తెలిసిన వారే దుశ్చర్యకు పాల్పడుతున్నారని, ఈ తప్పులు జరగకుండా ఉండాలంటే ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అన్నది చెప్పాలి, తాకకూడని చోటు ఎవరైనా తడిమితే 'డోంట్ తూచ్ మీ' అని గట్టిగా అరవాలి లేదా అక్కడినుంచి వెళ్లి టీచర్స్ కు లేదా తల్లిదండ్రులకు వెంటనే చెప్పాలని వివరించారు అదేవిధంగా బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకి వివాహం చేస్తే పెళ్లి కుమారునికి వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసింది. మైనర్ బాలికను వివాహం చేసుకొని తనతో సంసారం చేసిన భర్తకు ఫోక్స్ చట్టం కింద పది సంవత్సరాలు జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందని తెలిపారు. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకునే వయసులోనే వివాహం చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలను అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన హెల్ప్ లైన్ నెంబర్ 1930 ల ద్వారా వెంటనే సమాచారాన్ని అందించాలన్నారు. కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమే కావున ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు నడపరాదని తెలిసి తెలియని డ్రైవింగ్ తో ప్రమాదాలకు కారణం అవుతున్నారని తల్లిదండ్రులకు,వాహనాల యజమానులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పిల్లలు వాహనాల విషయంలో కావాలని తల్లిదండ్రులని బెదిరించిన , తెలియకుండా తీసుకెళ్లిన పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని అట్టి వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని అన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన ఏదైనా జరగరాని సంఘటనలు జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందని పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పబ్బతి రమేష్ తో పాటు పోలీస్ సిబ్బంది మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భూసేకరణ పనులు వేగవంతం చేయాలి
### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట మేజర్‌న్యూస్:** పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో నీటిపారుదల శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 57.44 ఎకరాల భూమి సేకరణ పనులు పెండింగ్ ఉన్నాయన్నారు. 82.35 ఎకరాల భూసేకరణకు సంబంధించిన డబ్బులు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నారాయణపేట పరిధిలో ఉన్నాయని తెలిపారు. జూరాల డ్యాం పునరావాస కేంద్రాల ప్రాంతాలైన మక్తల్ మండలంలోని అనుగొండ అంకెన్ పల్లి, ధాదన్ పల్లి భూసేకరణ కు సంబ%శీ%దించి డబ్బులు త్వరలోనే వచ్చే ఆస్కారం ఉందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో డి.ఎస్ ఈ బాలరాజు,ఈ ఈ బ్రహ్మానంద, సంజీవప్రసాద్ డి.ఈ.ఈ., ఏ.ఈ.ఈలు తదితరులు పాల్గొన్నారు.

## పేరు గొప్ప ఊరు దిబ్బగా తెలంగాణ బడ్జెట్
### - బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండరీ శాంతికుమార్



**పాలమూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఉందని బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ గురువారం ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. భట్టి విక్రమార్క నేడు ప్రకటించిన 70 పేజీల బడ్జెట్ పుస్తకంలో 70 అబద్ధాలు ఉన్నాయన్నారు. చేతగానమ్మకు మాటలు ఎక్కువ అని భట్టి చెప్పిన మాటలున్నాయాన్నారు. అభివృద్ధిని కుంటుపర్చే బడ్జెట్గా అభివర్ణించారు. తెలంగాణ అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి కనీస పరిజ్ఞానం లేదని అర్థమవుతుందన్నారు. పెట్టుబడులకు తక్కువ ఖర్చు చేయడం దురదృష్టకరం అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం గృహ నిర్మాణ రంగానికి నిధులు కేటాయించలేదన్నారు. పాలమూరు -రంగారెడ్డి, డిండి, కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎంత ఇచ్చారనేది చెప్పకపోవడం సిగ్గుచేటు అన్నారు.

## ఎల్‌ఓసి లెటర్ అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గట్టు మండల కేంద్రానికి చెందిన పద్మకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.2.50 లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించి ఎల్‌ఓసి లెటర్ ను హైదరాబాద్ లో ఎమ్మెల్యే క్వార్టర్స్ లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లబ్దిదారులకు అందజేశారు.

## కేజీబీవీ సరుకుల టెండర్ ప్రక్రియ వాయిదా - డిఈఓ గోవిందరాజులు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని కస్తూర్బా బాలికల విద్యాలయాలు(కేజీబీవీ), అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్(యుఆర్ఎస)కు ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన వివిధ సరుకుల సరఫరా కోసం ఈనెల 26న నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ కే సీతారామారావు గారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న టెండర్లను తెరిచే ప్రక్రియను వాయిదా చేసినట్లు డీఈఓ గోవిందరాజులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 20కేజీబీవీలకు, ఒక అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలకు 2024-25 విద్యా సంవత్సరానికి సరుకులు పండ్లు, కూరగాయలు, గుడ్లను పంపిణీ చేసేందుకు టెండర్ దాఖలు చేసిన టెండర్దారులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు ఇట్టి విషయాన్ని గమనించాలని ఆయన తెలిపారు. టెండర్లను తెరిచే తదుపరి తేదీని తర్వాత ప్రకటించనున్నట్లు డిఇఓ గోవిందరాజులు తెలిపారు.

# మైనర్ పిల్లలను పనిలో పెట్టుకుంటే క్రిమినల్ కేసులు
### - జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** 14 సంవత్సరాల లోపు మైనర్ పిల్లలను పనిలో పెట్టుకుంటే ఆయా యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు హెచ్చరించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని తన ఛాంబర్ లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆపరేషన్ ముస్కాన్ జులై 1 నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. పనిలో పెట్టుకునే యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ లో పట్టుబడిన బాల కార్మికులను వారు తిరిగి చదువుకునేందుకు వసతి గృహాల్లో చేర్పించడం జరుగుతుందన్నారు. బాల కార్మికులతో పాటు బిక్షాటన, చెత్త సేకరించుకునే బాలలు, వీధి బాలలు కూడా ఆపరేషన్ ముస్కాన్ లో గుర్తించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ టీములు చురుకుగా పని చేస్తున్నాయని ఇప్పటి వరకు 14 మంది బాల కార్మికులను రక్షించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయముతో పని చేయాలన్నారు. ఇటుక బట్టీల్లో, భవన నిర్మాణాల్లో పని చేసే పిల్లలను గుర్తించి వారిని కాపాడాలని డీసిపీఓలను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమమును సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా శిశు సంక్షేమ అధికారిని సుధారాణి, జిల్లా విద్యా శాఖ అధికారిని ఇందిర, చైల్డ్ వెల్ ఫేర్ చైర్ పర్సన్ సహదేవుడు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్, సిడిపిఓలు, ఎన్.జీ.ఓలు , చైల్డ్ లైన్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి ఎంఈఓను సస్పెండ్ చేయాలి...!

- నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు
- కార్పొరేట్ వ్యవస్థను పెంచి పోషిస్తున్న ఎంఈఓ
- పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ఎదుట నిరసన




**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న కల్వకుర్తి ఎంఈఓ ను సస్పెండ్ చేయాలని పిడిఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు సంతోష్ డిమాండ్ చేశారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట పిడిఎస్ యు విద్యార్థి సంఘం నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ కల్వకుర్తి ప్రైవేట్ విద్యాసంస్థలకు సంబంధించిన సమాచారం ఆర్టిఐ కింద దరఖాస్తు చేసి నాలుగు నెలలు అవుతున్న ఇప్పటివరకు పూర్తిస్థాయిలో సమాచార ఇవ్వలేదని, కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు, కల్వకుర్తి పట్టణంలో అనేక స్కూల్లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వాళ్లకు ఇష్టం వచ్చినట్టు బోర్డులు పెట్టుకొని నడిపిస్తున్న ఎంఈఓ చోద్యం చూస్తున్నారని ఆరోపించారు, కనీస మౌలిక వసతులు, నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇస్తూ పెంచి పోషిస్తున్నారని మండిపడ్డారు, ఫిర్యాదు చేసిన స్కూళ్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు, ఈ విషయంపై పదేపదే అడుగుతే డీఈఓ కు ఫిర్యాదు చేసుకోండి అని దురుసుగా సమాధానం చెబుతున్నారని పేర్కొన్నారు, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ స్పందించి ఎంఈఓ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు అర్జున్, అనిల్, శుక్లాల్,తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కస్తూర్బా విద్యాలయలను వారు తనిఖీ చేశారు ఆసుపత్రిలో పలు దస్త్రాలు మందులను పరిశీలించారు ఆస్పత్రికి వచ్చే రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించారు విద్యార్థులు సమస్యలను ఎస్ఓ కవిత ను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా అయ్యవారిపల్లి జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్లో మొక్కలు నాటారు. వివిధ గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో అమ్మ ఆదర్శ పాఠశాలలను సంబంధిత అధికారులు అభివృద్ధి చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామపంచాయతీలు సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని దోమలు రాకుండా బ్లీచింగ్ పౌడర్ వెదజల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి. ఎంపీఓ ఏఈ గ్రామ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## పాల బిల్లులు వెంటనే చెల్లించాలి
### : ఆందోళనకు దిగిన పాడి రైతులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పెండింగ్లో ఉన్న పాల బిల్లు వెంటనే చెల్లించాలని పాడి రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని వివిధ గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల శీతలి కేంద్రం ఎదుట ఆందోళన చేపట్టారు, గత మూడు బిల్లులు బకాయిలు ఉన్నాయని, ఇక మూడు రోజులు నాలుగో బిల్లు కూడా రావాల్సి ఉందని తమ గోస ఎవరికి చెప్పుకోవాలో తెలియక రోడ్డెక్కామని ఆవేద వ్యక్తం చేశారు, పెండింగ్ బిల్లులని వెంటనే చెల్లించాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విజయ డైరీని కాపాడుకోవడం కూడా మాకు కర్తవ్యమని, రైతులను ఇబ్బంది పెట్టకుండా ఉండడం విజయడైరీకి అవసరమని, ప్రభుత్వం నుంచి సహకారం తీసుకోవాలని కోరారు, రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు, మనకోసం కిషోర్, యాదయ్య గౌడ్, బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, రమేష్, చంద్రా రెడ్డి, రామ్ రెడ్డి, రఘు మా రెడ్డి, వెంకటయ్య, నరేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456